Regd. No. H. Nl. 18.

50th Year of Publication
విడిప్రతి 50 పైసలు స్వర్ణోత్సవ సంవత్సరం
శుక్రవారం 10-8-1979

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టెట్
కాపియింగ్ సెంటర్
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టెట్
డూప్లికేటింగ్
టైప్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కు-లిస్టులు, లైసెన్సులు
మొదలగునవి కాపీలుటిని ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 31

To Start Industries
For Project Reports
For Technical know how
Contact :
'INNOVATIONS'
9 A, M. T. H. Road,
MADRAS - 49
Phone : PP 662253



# ముంచినా తేల్చినా ఇందిరాగాంధీయే!

అందరి దృష్టి ఆగస్టు 20 తేదీ మీద వుంది. చరణ్‌సింగ్ ప్రధానిత్వం మూణ్నాళ్ళ ముచ్చటవుతుందా? ఆయన గండం గడిచి బయటపడతాడా? అనేది ప్రతి పెదవిమీద ఆడుతున్న ప్రశ్నలు. ఈ ప్రశ్నలకు ఖచ్చితంగా సమాధానం చెప్పగలిగినవారు ఎవ్వరూ లేరనిపిస్తుంది. కప్పల తక్కెడతూకం ఎంత బరాబరుగా వుంటుందో, చరణ్‌సింగ్ ప్రభుత్వ భవిష్యత్తునుగూర్చి అంచనా వేయడంకూడా అంత కరెక్టుగా వుంటుంది.



గండం గడుస్తుందా?
గద్దె దిగవలసివస్తుందా?

జగ్‌జీవన్‌రాంగారి జనతాపార్టీ, చరణ్‌సింగ్‌గారి జనతా (యస్) ఉన్నబలాన్ని నిలుపుకోడానికి, కొత్తబలాన్ని సంపాదించుకోడానికి విశ్వప్రయత్నాలు సాగిస్తున్నాయి. విశేషం - ఈనాటివరకు కొత్తగా పార్టీ మార్పిడులులేవు. అంటే రెండు జనతాపార్టీలు తమ బలాలను యథాతథంగా కాపాడుకోగలిగాయన్నమాట. కాని ఇరువురూ వేస్తున్న గాలాలకు కొత్తచేప లేమీ పడలేదు. జనతాలోని పాతకాంగ్రెస్ వాదులు కొందరు, సోషలిస్టులు తమ వైపుకు రాగలరని యస్- జనతా నాయకులు ఎదురు చూస్తున్నారు. తిరిగి కాంగ్రెస్‌లో పునరాలోచనలో పడిన తమ పాత మిత్రులు కొందరు వెనుదిరిగి రావచ్చునని అసలు జనతాపార్టీ నాయకులు నిరీక్షిస్తున్నారు. ఈ ఎదురుచూపులతో ఇరువురి కండ్లు కాయలు కాయడం తప్ప ఫలితం కనపడడంలేదు. అట్లనివచ్చేవారం రోజుల్లో మార్పులుండవనికాదు: మొన్న జరిగినట్లు గా ర డా బు మార్పులువచ్చిన ఆశ్చర్యంలేదు. అటువంటి అనిశ్చిత అయోమయ స్థితి దృగ్గోచరమవుతున్నది.

ఎవరైతే ముప్పయ్ నాలుగై మందిని అదనంగా గట్టిగా సమకూర్చుకోగలుగుతారో గెలుపు ఓటములు వారివేనని అంటున్నారు. ఎ. డి. ఎం. కె., అకాలీదళ్ తక్కువంగా చిల్లరమల్లర పార్టీలు, వ్యక్తులు గోడ మీద కూర్చొనివున్నారు. పరిస్థితులు పరిశీలిస్తున్నారు. గెల్చేవారికే మా ఓటు అనే ధోరణిలో వున్నారు. మా ర్క్సి స్టు ల మనసు తెలియడంలేదు. ఇతర వామపక్షాలవారి ఆలోచనలు ఎట్లున్నాయో తెలియడంలేదు. వీరందరి అభిప్రాయం వైఖరే కాకుండా ప్రధాని చరణ్‌సింగ్‌ను ఎదుర్కొనే ప్రమాదాలు రెండుమూడున్నాయి.

కాంగ్రెస్‌లో అసంతృప్తివాదులు బయట లేరారు; వారు ఇంకా సమాధానపడలేదు. సర్దుకోలేదు; రేపు అటువంటివారు ఏమి చేయబోతారోననేది ఒక సమస్య. జనతా

-కొరక 8 వ పేజీలో



ఉపరాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుప్రీంకోర్టు మాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా

ఫోన్ : 2144.

మీ యిల్లాలి ముచ్చట తీర్చేది
మురళీకృష్ణ స్వీట్సు
★
మీ పిల్లల మారాం పోగొట్టేది
మురళీకృష్ణ స్వీట్సు
★
అకాలగోపాలం ఆనందించేది
మురళీకృష్ణ స్వీట్సు
★
మురళీకృష్ణ భవన్
స్వీట్సు, సావరీస్, కూల్ డ్రింక్స్
మద్రాస్ బస్టాండు—నెల్లూరు.

రూ. 4000 లకే రాజ్‌దూత్
మోటారు సైకిలును మీస్వంతం చేసుకోనండి!

The latest innovation from Escorts



Rajdoot DELUXE

మిగతా సైకమును నెలసరి వాయిదాలలో చెల్లింపు పద్ధతిలో బ్యాంకు ఋణములను యిప్పించబడును.
భారతదేశములో ఇది ఒక్కటే 50 కి.మీ. స్పీడుతో 1 లీటరు పెట్రోలుకు 45 కి. మీ. నడచును.
గ్రామ్స్: ఎస్కార్ట్స్ నెక్ ఫోన్లు: ఆఫీసు 884, నివాసం: 1704
M/s గోల్డ్‌ఫీల్డ్స్
6, పాతపోస్టాఫీసురోడ్డు
నెల్లూరు-524 003 - (ఆంధ్రప్రదేశ్)

గ్యాస్‌హారన్ల మోతలు.. గ్రామ్‌ఫోన్ల సంభాషణలు.. మైక్ అరుపుల రచ్చలు.. వర్క్‌షాపులు, సినిమాపాటల రణగొణ ధ్వనులు ఈ 'నాయిస్‌పొల్యూషన్'మధ్య సామాన్యులు బ్రతికేదెట్లా?

# ఏమిటీ యమగోల?

మొన్నొక రోజున తిరుపతినుంచి నెల్లూరికి సూపర్ డీలక్స్ బస్సులో ప్రయాణించాల్సివచ్చింది. సూపర్ డీలక్స్ గనుక ప్రయాణం సుఖంగా, హాయిగా జరుగుతుందని ఆశించడం తప్పుకాదుగానీ, నిజానికి తద్విరుద్ధంగా జరిగింది. మూడుగంటల ప్రయాణం. నెల్లూర్లో బస్సుదిగేసరికి చెవులదిమ్మెక్కిపోయాయి. మామూలుగా మాట్లాడితే వినిపించడం మానేశాయి. కానేపు ఏదో సీసమో, మరేలోహమో బాగా కాచి, చెవుల్లో పోసినట్లుండింది ఆ రోజంతా. వరసగా వారంరోజులపాటు సదరు సూపర్ డీలక్స్‌లో ప్రయాణిస్తే ఎంతటివాడికైనా బధిరత్వం ప్రాప్తించక తప్పదేమో ననిపించింది. మరి రోజూ ప్రయాణించే డ్రయివర్ల సంగతేమిటని మీరడగవచ్చు. వారికిపాటికే చెవుడు రాలేదన్న గ్యారంటీ ఏముంది చెప్పండి?

ఇంతకూ ఈ 'చెవిటిమాలోకా'నికి కారణమేమిటంటే, గ్యాస్‌హారన్ అనబడే ఒకానొక శబ్దవిశేషం. స్టీరింగ్‌లో ఒక సన్నని కమ్మి వుంటుందండీ; దాన్ని డ్రయివరు మహారంగా వేలితో నొక్కుతారు. అంతే. కర్ణకఠోరమైన భయంకర శబ్దం పుట్టుకొస్తుంది అందులోంచి. సదరు శబ్దం మన చెవుల్లోని సన్నని పొరను చీల్చుకొని లోపలికి - అంతరాంతరాల్లోకి, నరనరాల్లోకి-చొచ్చుకొని పోతుందా అనిపిస్తుంది.

**మా విలేఖరి**

ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి కన్నుమూసేదాకా ఇటువంటి ఘోరభీకర కఠోర శబ్దాల నెన్నిటినో ఈ పేదచెవులు భరించాల్నో లెక్కలేదు. వీధిలోకి అడుగు పెడితే గుయ్ మని తగులుకొంటాయి_ మైక్‌లో రకరకాల వ్యాపార ప్రకటనలు, సినిమాపాటలు రణగొణ ధ్వనులు, ఇంకా సకల సభ్యాంతు శబ్దజాలం. ఒకసారి ఎక్కణ్ణుంచో చెవులు చిల్లులు పడేట్లు సినిమా పాటలు వినవస్తున్నాయి. సంగతేమిటో సందర్భమేమిటో తెలియలేదు. కనుక్కుందామని, ఆ శబ్దాన్ని వెంటాడుతూ వెళ్ళగా వెళ్ళగా, ఒకచిన్న ఇరుకు మురికికొట్టు దాని జన్మస్థలమని తేలింది. ఏమీ సందర్భంలేదు. ఆ దొంక మైక్‌సెట్ బాడుగకిచ్చే అంగడట. పబ్లిసిటీ కోసం తనకి రికార్డు పాటలు అరిపిస్తున్నాడా మహానుభావుడు. దాదాపు మూడు మైళ్లదాకా ఆ శబ్దం చెవుల దిమ్మెక్కిస్తూ ప్రవహిస్తుంది. ఏమిటీ న్యూసెన్స్: ఇంత న్యూసెన్స్ చేయడానికి అతనికెవరు అనుమతిచ్చారు?-అని అడిగేవాడు లేడు. అందరూ బాధపడుతున్నారు, వినుక్కుంటున్నారే కానీ ఎవరికీ ఆ అంగడికి వెళ్ళి ఏమిటయ్యా ఈ గోల? మా ప్రశాంతతను భగ్నంచేసే ఈ గొంతు అంతూ పొంతూ లేదా? అని నిలదీసి అడిగే ధైర్యం లేకపోయింది. పోనీ పోలీస్‌కైనా ఫిర్యాదు చేయవచ్చుగదా? అందువల్ల ప్రయోజనం

—కొర. 10వ పేజీలో

# కొత్త కూరగాయలు- కొత్త పండ్లరకాలు

అఖిలభారత సమన్వయీకృత కూరగాయల అభివృద్ధి పథకం క్రింద ఈ క్రింది మేలైన కూరగాయలరకాలను శాస్త్రజ్ఞులు రూపొందించారు.

వంగ; ఎస్_16

టొమేటో : పంజాబ్ ఛోహరా లా-రోనిటా స్వీట్_72

గుమ్మడి: సి. ఎమ్_12 సి.ఎమ్_370

దోస : పూసా సంయోగ్

బొబ్బర : సెల్_1552

రేదిష్ : పంజాబ్ సఫేత

క ల్యాణ్‌పూర్ నం. 1

కేరట్ : సెలెక్షన్_6, సెలెక్షన్_233

**విదేశాలకు ఎగుమతి**

పూసా దీపాలీ అనే కాలీఫ్లవర్ విత్తనాలు; పూసా జ్వాల అనే మిరపవిత్తనాలు పూసా సావనీ అనే బెండరకం విత్తనాలు, పంజాబ్ ఛోహరా, టమేటో విత్తనాలు, పంజాబ్ సునేరీ కర్బూజా విత్తనాలను ఒక దేనిష్ కంపెనీ విదేశాలకు ఎగుమతి చేస్తూంది. విదేశాలలో ఈ విత్తనాలు ఎంతో మంచి ఫలితాలు నిస్తున్నట్లు, వీటికి గిరాకీ హెచ్చుగా వున్నట్లూ తెలుస్తున్నది.

జబల్‌పూర్‌లో జరిపిన పరిశీలనలననుసరించి బెండపాదులకు ప్రతి హెక్టారుకు 100 కిలోగ్రాముల నత్రజని, 60 కిలోగ్రాముల భాస్వరామ్లం వున్న ఎరువులను వాడడంవల్ల 133 శాతం ఎక్కువ పంట వివ్వనట్లు తేలింది.

**మొవ్వదొలుపు**

ప్రతి హెక్టారుకు 0.6 కిలోగ్రాముల (యాక్టివ్ ఇన్‌గ్రిడియంట్) మిథోమైల్‌ను ప్రయోగించుటద్వారా వంగపాదుల మొవ్వకొలుపు పురుగులను అరికట్టవచ్చును.

**బెండనుదొలిచే పురుగులు**

0.05 శాతం మోనోక్రొటోఫాస్‌ను ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం ప్రయోగించుటద్వారా బెండకాయలను దొలిచే పురుగులను అరికట్టవచ్చునని బీహార్‌లోని సబూర్ ప్రాంతంలో జరిపిన పరిశీలనలద్వారా తేలింది.

**దుంప పంటలు**

నైజీరియాలోని ఉష్ణమండల ప్రాంతాల అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ నుండి మనదేశానికి కర్రపెండలం

_కొరవ 11వ పేజీలో



చిత్రజగత్ * * సినీ విలేఖరి

# కడకు దేవుణ్ణికూడా కమెడియన్ చేసేశారు!

ఇన్నాళ్ళకు దేవుడు కూడా ఒక కమెడియన్ అయిపోయాడు- మనసినీనిర్మాతల, దర్శకమ్మన్యుల పుణ్యమా అని. వెనకటి రోజుల్లో.-జానపద చిత్రాలు రాజ్యమేలిన కాలంలో.-దేవుడు ఒకపట్టాన దిగివచ్చేవాడు కాదు. ఘోరమైన తపస్సు చేస్తేనో, లేదా పతివ్రతాశిరోమణి ఆయన్ని భక్తితో దేవుల దిమ్మెత్తిస్తేనో, లేక ఉరుముల మెరుపులతో ఆకాశం చిల్లులు పడి, ప్రళయం వచ్చేస్తుందనిపించిన తర్వాతనో, ఎప్పుడో కథ క్లైమాక్సు కెక్కిన తర్వాత గానీ దేవుడు దిగివచ్చేవాడుకాదు. అప్పుడైనా ఒక్క క్షణం-వరం యిచ్చి మాయమయ్యేవాడు.

ఇప్పుడట్లాకాదు ఒద్దన్నా, కోరకున్నా దేవుడు ప్రత్యక్షమౌతున్నాడు తెలుగు సినిమాల్లో! అదికూడా నేరుగా తెలుగు సినిమాలకు ప్రత్యక్షం కావడంలేదు. ముందు తమిళచిత్రాలకు దిగుమతి అయి, తర్వాత వాటిద్వారా తెలుగుసినిమాలకు వేంచేస్తున్నాడు. ఆమధ్య 'దేవుడే దిగివస్తే'లో సాక్షాత్తూ శ్రీకృష్ణపరమాత్ముడు దిగివచ్చి, నాస్తికుడైన ఒక సామాన్య కుటుంబీకుణ్ణి పనిగట్టుకొని-సంపన్నుణ్ణిచేసి కానీ వాడు ఆస్తికుడైనతర్వాత అంతర్ధానమవుతాడు. ఇది నాస్తికత్వానికి ప్రచారమో ఆస్తికత్వానికి ప్రబోధమో ఎవరికి వారు ఊహించుకోవచ్చు.

'దేవుడే దిగివస్తే' జనాన్ని ఆకర్షించడంతో ఇప్పుడు శివుణ్ణి జటాజూటం పట్టుకొని కిందికి లాక్కొచ్చి, 'మావూళ్లో మహాశివుడ్ని' చేశారు. ఇందులో శివుడు పడిన తిప్పలు అన్నీ యిన్నీ కావు. కాఫీ హోటల్లోనేనా, వీధుల్లోనేనా, పోలీస్ కానిస్టేబుల్‌తో సైకిల్ మీదనేనా-పాపం. చెప్పరాని పాట్లుపడ్డాడు. ఈ నాటి దేశపరిస్థితులమీద, రాజకీయాల మీద-కూడ, చిక్కమగలూరు ఎన్నికపైన కూడా - ఆ శివుడు తన అభిప్రాయాలు వెల్లడిస్తాడు. 'దేవుడే దిగివస్తే'ను తిప్పితే 'మావూళ్లో మహాశివుడ'యింది. అందులో కృష్ణుడొక నాస్తికుడికోసం దిగివస్తే, ఇందులో ఒక ఆస్తికుడికోసం దిగివచ్చాడు. అంతే తేడా! ఈ రెండు చిత్రాలకూ మాతృకలు తమిళ చిత్రాలు.

పోతే 'ఉమ్మంగోం'లో యముణ్ణే భూలోకానికి రప్పించి, నానాగోల చేయించారు. ఇవేకాదు; ఇటువంటి చిత్రాలన్నిట్లోనూ దేవుణ్ణి ఒక కమెడియన్‌గా ఉపయోగించుకున్నారు; అపహాస్యం చేశారు, చేయించారు.

ఇక దేవుణ్ణి ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా దింపిన చిత్రాలు కోకొల్లలు. 'శ్రీరామ బంటు'లో హనుమంతుణ్ణి కోతి రూపంలో దింపి ఎన్నోతమాషాలు చేయించారు. రాబోయే 'మావూరి మారుతి'లో కూడా కోతి, మనిషికంటే తెలివైనపనులు చేస్తుందట. ఇదీ హనుమంతుడి అవతారమే!

అసలు ఈ 'కోతి' వేషాలు ప్రారంభమైంది బాపు 'ముత్యాలముగ్గు'తో! అందులో కోతిని హనుమంతుడి ప్రతిరూపంగా చెప్పడమైతే జరగలేదుకానీ, దాదాపు అలాగే కల్పించారు.

కోతినో కుక్కనో వాడుకోవడం వేరు; అసలు దేవుళ్ళనే దింపడం వేరు. అది ఎంత ఎబ్బెట్టుగా, అసహజంగా ఉంటుందో మన దర్శకులకు ఎందుకర్థంకాదో తెలియదు. తమిళంలో ఏ గంతులు వేస్తే ఆ గంతుల్ని అట్లానే తెలుగులోకి సరఫరా చేయడం ఒక దౌర్భాగ్యం. అందులోనూ ఉచితానుచితాలు తెలియకుండా ఇటువంటి పిచ్చివేషాలెయ్యడం మరొక భావదారిద్ర్యం.

శివుడో కృష్ణుడో దిగివచ్చారనే చిత్ర [illegible]లో కథ నడిపితే దానికి కొంత అర్థం వుంటుంది. కానీ ఈ చిత్రాల్లో అసలు దేవుడే నిజంగా దిగివస్తాడు. పైగా వెకిలి చేష్టలు చేస్తాడు.

ఈ ధోరణి మారాలి. ★

రా యింటికి

—నాగభైరవ

రాత్రి పది గంటలు
రా పోదాం యింటికి—
ఆకాశాన్ని చుట్టిపెట్టి
అనింటగా పెట్టు
గుక్క-గుక్కకూ తరిగే గ్లాసును
గుప్పెట్లోనే పగలగొట్టు
బైమానురాణీ నవ్వుకు
టాటా.. గుడ్‌బై కొట్టు
ముక్కచెప్పిన ఆనందాన్ని
దిక్కులో పాతిపెట్టు—

రాత్రి పది గంటలు
రా పోదాం యింటికి
అక్కడ—
రెండు వర్షించని కందాలు
రెండు కన్నీటి కల్హారాలు—
ఒరిమిగల ఒంటరిగుండె- చింది
నీకై ఎదురు చూస్తూ వుంది!

## కోతిపిల్లతో దర్శకుడు చేసిన కోతిచేష్టలే- శ్రీరామబంటు

జంతువులతో చిత్రాలు నిర్మించడం ఒక్క 'దేవర్' సొత్తని అనుకొనేవారు. ఇప్పుడా అభిప్రాయానికి కాలం చెల్లిపోయింది. ప్రేక్షకుడికి వినోదాన్ని కల్పించడంతో ఏ కొమ్ములు తిరిగిన నటుడికీ తీసిపోని మూగజీవులను పెట్టి చిత్రాలు నిర్మించడం మామూలై పోతున్నది. 'చివరికి మిగిలింది అడవులు, జంతువులేనా' అన్న విమర్శ చాటుమాటున వినపడుతున్నప్పటికీ, జంతువులతో చిత్రాలు తీయడంమాత్రం మన నిర్మాత దర్శకులు మానుకోలేకపోతున్నారు. ఈ పద్ధతిలో, ఒక కోతిని పెట్టి తీసినచిత్రం 'శ్రీరామబంటు'.


పూజారి రామదాసు రాముడికి దాసుడే కాక, ఇద్దరు కన్నెపిల్లల (సీత, లక్ష్మి)కు జనకుడు. ఆ ఊళ్లో రామదాసు గంగిగోవులాంటివాడైతే, నాగరాజు గోముఖవ్యాఘ్రం. కంటికి నచ్చిన ఆడదాన్నల్లా చెరపట్టి చెరచడం, తీరిక వేళను పేకాటతో పొద్దుపుచ్చడం అతని ప్రవృత్తి విశేషాలు. అప్పుడప్పుడు దోపిడీ, అడపాదడపా హత్యలు చేయడం అతని శిష్యబృందం చేసేదుష్కార్యాలు. ఆ ఊళ్లో మగటిమి వున్న మగధీరుడెవరూ లేకపోవడంవల్ల నాగరాజు ఆడిందే ఆట, పాడిందే పాట. మూడు హత్యలు, ఆరు దోపిడీలుగా అతని పాలనలో, ఆ గ్రామ సామ్రాజ్యం వర్ధిల్లుతుంటుంది. ఇంత బలవంతుడి రాజ్యంలో రామదాసు వంటి అర్భకుడికి చోటులేకపోవడం, లోకసహజం. అతడి మరణం తర్వాత, ఇద్దరు కూతుళ్ళు నీడలేని ఆడవాళ్ల లెక్కలో చేరబోయినా, ఆర్తజన రక్షకుడైన శ్రీరామచంద్రుడు తన బంటును వారికి తోడుగా పంపుతాడు. ఆ రామబంటు (అచ్చ తెలుగులో చెప్తే, కోతి) సీత, లక్ష్మిలను కంటికి రెప్పలా కాపాడుతుంటుంది. చిత్రంలో కథ మలుపుగడకు ఇది పూర్వరంగం.

ప్రసాద్

వర్తిత కన్నెపిల్లకు ఒక ప్రేమకథ వుండాలని సినీ (మాయా) లోకం రూలు.

—తరువాయి 10 వ పేజీలో ★





మా హృదయాంతరాలలో నిల్చినమూర్తి
మా అభివృద్ధికారకులు, అనురాగంతో
మమ్ముల తన హృదయాలలో దాచుకున్న ప్రేమమయుడు

మా తండ్రి

# రేబాల కోదండరామరెడ్డిగారు

నార్త మోపూరు

# ప్రథమ వర్ధంతి

11-8-79 తేది నెల్లూరు జవహర్‌లాల్ రోడ్డు 16/2950-1
మా వసతి గృహమున జరుపబడును. వారి పవిత్రాత్మకు

మా శ్రద్ధాంజలులు

— కుమారులు —

రేబాల రంగారెడ్డి. కిషోర్ కుమార్ రెడ్డి, సుబ్బరామరెడ్డి.

---

మా కంటి వెలుగు–

మా ఇంటి వెలుగు–

# గడి నరసారెడ్డి

ఇరవై నాలుగేళ్లకే నూరేళ్ళునిండి. మమ్ము అనంత శోకసాగరంలోముంచి వెళ్ళిపోయాడు:
ఎన్నో ఊహలు. ఆశలతో పెనవేసుకున్న భవిష్యత్తును త్రుటిలో కాలద్రోసి

4-8-79 తేదిన మద్రాసులో హఠాన్మరణానికి గురిఅయ్యాడు

ఆ ఆత్మీయుని

## ఆరాధన

13-8-79 తేది అన్నారెడ్డిపాళెంలో జరుగుతుంది.

-గడి వెంకటసుబ్బారెడ్డి, సీతారామమ్మ
తల్లి – తండ్రి.



గడి రామచంద్రారెడ్డి (సోదరుడు). సామంతు రఘురామరెడ్డి (మామ). సామంతు సుబ్బారెడ్డి [మామ]

సామంతు గోపాలరెడ్డి (మామ).

Edited, Printed &. Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)